# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

ఆ రోజు మళ్లీ ఆనంద్ మీద హత్యా ప్రయత్నం జరిగింది. ఈ సంవత్సరంలో ఇలా జరగడం ఇది మూడో సారి. ఆనంద్ ఆ ఏరియా సర్కిల్ ఇనస్పెక్టర్. అతను పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో యస్ఐగా జాయిన్ అయి రెండేళ్లక్రితం సర్కిల్ అయ్యాడు.

అతను ఎస్ఐగా జాయిన్ అయిన దగ్గర్నుంచీ రాష్ట్రంలో ఎన్నో ఊళ్లోల్లో పని చేసాడు. కొన్నాళ్లు నక్సల్స్ ఏరియాలో, మరి కొన్నాళ్లు రాయలసీమ ఫాక్షన్ ప్రాంతంలో, రౌడీలకు ఆలవాలమైన విజయవాడలో ఒక సంవత్సరం పని చేసాడు.



-గన్నవరపు నరసింహమూర్తి

ఎక్కడ పని చేసినా శాంతి భద్రతలను కాపాడడంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. రౌడీలను, ఫ్యాక్షనిస్టులను ఉక్కుపాదంతో అణచివేసాడు. ఈ పదిహేను సంవత్సరాలలో డిపార్టమెంట్‌లో స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా పేరు సంపాదించాడు. అందుకే సెన్సిటివ్ ఏరియాల్లో ఏరికోరి అతన్ని ప్రభుత్వం నియమించేది.

కానీ ఈ ఊరు సర్కిల్ ఇనస్పెక్టర్‌గా వచ్చిన దగ్గర్నుంచీ అతనికి కొన్ని సమస్యలు తలెత్తడం మొదలయ్యాయి.

అతను జాయిన్ అయిన కొత్తలో ఆ పట్నంలో శాంతి భద్రతలు చాలా ఘోరంగా ఉండేవి.

ఎక్కడ చూసినా దొంగతనాలు, రియల్ ఎస్టేట్ గొడవలు, రౌడీయిజం విపరీతంగా ఉండేవి. ఆనంద్ జాయిన్ అయిన నెల్లాళ్లకు వాటిని అణచివేసే వ్యూహాన్ని రూపొందించాడు.

రెండునెలల్లో ఆ ఊళ్లో శాంతి భద్రతల్ని అదుపులోకి తెచ్చాడు. మొత్తం రౌడీలందర్నీ ఏరి పారేసాడు.

ఇప్పుడు ఆ ఊరు ప్రశాంతంగా ఉంది. ప్రజలందరికీ ఆనంద్ అంటే గౌరవం ఏర్పడింది. కానీ ఇంతలోనే ఈ అపశృతి. అతనిమీద వరుస హత్యా ప్రయత్నాలు జరిగాయి.

మొదటిసారి ఆరునెలలక్రితం జరిగింది. అర్ధరాత్రి ఇంటికి వస్తుండగా అకస్మాత్తుగా కొందరు రౌడీలు కత్తులతో దాడి చేసారు. అదృష్టవశాత్తు డ్రైవర్ చాకచక్యంవల్ల దాన్నుంచి తప్పించుకున్నాడు. కానీ వాళ్లెవరో ఇప్పటికీ ఆచూకీ కనిపెట్టలేకపోయాడు.

రెండోసారి రియల్ ఎస్టేట్ వ్యవహారంలో దోషుల్ని అరెస్టు చేయడానికి వెళుతుండగా బాంబులతో దాడి జరిగింది. సకాలంలో అప్రమత్తం అవడంతో దాన్నుంచి కూడా తప్పించుకున్నాడు. ఈరోజు మళ్లీ ఇంటికి వస్తుండగా ఎవరో వెనుకనుంచి పిస్టల్‌తో కాల్పులు జరిపారు. అదృష్టవశాత్తు బుల్లెట్ చేతికి తగిలి గాయమైంది.

అతను వెంటనే ఆ ఆగంతకుడిపై కాల్పులు జరపడంతో అతను తప్పించుకున్నాడు.

ఆ తరువాత అదే జీపులో హాస్పిటల్‌కు వెళ్లడంతో అక్కడ అతనికి ఆపరేషన్ చేసి బుల్లెట్‌ను తీసివేయడంతో ప్రాణాపాయం తప్పింది. అతన్ని చూడడానికి డిఐజి, ఎస్పీలతోసహా చాలామంది వచ్చారు. ఆ రోజు హాస్పిటల్ అంతా పోలీసులతో నిండిపోయింది.

మరోగంట తరువాత వచ్చినవాళ్లు వెళ్లిపోవడంతో అతనొక్కడే ఒంటరిగా మిగిలాడు.

అతను ముందే చెప్పడంవల్ల అతని భార్యకు ఆ విషయం తెలియపరచలేదు. ఆనంద్ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఈ విషయం ఎంత దాచినా తన భార్యకు తెలిసిపోతుంది.

ఈసారి తను ఊరుకోదు. ఎలాగైనా రాజీనామా చేయాల్సిందేనని పట్టుబడుతుంది. ఎప్పట్నుంచో ఈ ఉద్యోగానికి రాజీనామా చేయమనీ ఆమె ఒకటే పోరు. ఆమెకుగానీ, తన అత్తమామలకిగానీ తను ఈ ఉద్యోగం చేయడం సుతరామూ ఇష్టంలేదు.

ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రశాంతంగా తమ పల్లెటూరిలో జీవితాన్ని గడిపెయ్యాలనీ వాళ్ల కోరిక. అతనిమీద దాడి జరిగిన ప్రతిసారీ ఇంట్లో తీవ్రమైన ఘర్షణలు. ఆలోచనలతో అతని బుర్ర వేడెక్కింది. అతనికి గతం కళ్లముందు మెదలసాగింది.

***

ఆనంద్‌కు చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవడంతో అతని మేనమామ రామచంద్రయ్య అతన్ని పెంచి పెద్దచేసాడు. అతను ఆ ఊరికి మోతుబరి. అతనికి విమల ఒక్కతే కూతురు కావడంతో మేనల్లుడ్ని అల్లుడిగా చేసుకోవాలని తలచి అతన్ని బాగా చదివించాడు. అందుకు తగ్గట్టుగానే ఆనంద్ కష్టపడి చదివి ఎమ్ఏ పాసయ్యాడు.

అనుకోకుండా అతను పోలీసు శాఖలో ఎస్ఐగా సెలెక్టయ్యాడు. అతను ఆ ఉద్యోగంలో చేరడం ఆ కుటుంబంలో ఎవరికీ ఇష్టంలేదు. ఆ ఉద్యోగం చాలా రిస్కుతో కూడుకున్నదనీ, జీవితంలో సుఖశాంతులు ఉండవనీ రామచంద్రయ్య ప్రగాఢ నమ్మకం.


అదీగాక అల్లుడు తమ దగ్గరే ఉండాలన్నది వాళ్ల కోరిక. ఒక్కత్తే కూతుర్ని వదిలి వుండడం ఆ దంపతులకు ఇష్టంలేదు. కానీ ఆనంద్ వాళ్లతో విభేదించాడు.

జీవితాన్ని ఒక సవాల్‌గా స్వీకరించాలనీ, పిరికిపందగా తను బ్రతకలేనని, అదీగాక పోలీసు ఉద్యోగంవల్ల సమాజానికి సేవ చేయవచ్చునని వాళ్లతో వాదించాడు.



## రజనీకాంత్ చానల్!

కొత్త కొత్త టీవీ చానళ్ల జోరు ఒక్క తెలుగులోనే కాదు, అన్ని భాషల్లోనూ ఇది కనిపిస్తోంది. ఈమధ్యనే కరుణానిధి కుటుంబానికి చెందిన వాళ్లు 'కలైంగర్ టీవీ'ని ఆరంభిస్తే ఇప్పుడు తమిళనాట మరో చానల్ రాబోతోంది. దాన్ని ప్రారంభిస్తున్నది మరెవరో కాదు, సూపర్ స్టార్ రజనీకాంత్‌ట! 'సూపర్ స్టార్ టీవీ' అనే పేరుతో చానల్‌ని ఆరంభించాలని రజనీకాంత్ చిన్నకూతురు సౌందర్య అన్ని సన్నాహాలు చేస్తోందిట. మొదట్లో దీనికి రజనీ సుముఖత కనబర్చకపోయినా తర్వాత ఆయన సరే అనడంతో వర్క్ మొదలైంది అని అంటున్నారు తమిళ సినీ జనాలు.



తన మాట విననందుకు పిల్లనిచ్చి పెళ్లి చేయనని రామచంద్రయ్య కరాఖండీగా చెప్పాడు.

కానీ విమల బావనే పెళ్లాడతానని మొండికేయడంతో వాళ్ల పెళ్లి చేయక తప్పిందికాదు రామచంద్రయ్యకు. ఆనంద్‌కి ట్రైనింగ్ పూర్తయిన తరువాత విమలతో వివాహం జరిగింది.

మొదటగా అతన్ని ఓ మారుమూల మండల కేంద్రంలో ట్రైనీ ఎస్ఐగా పోస్టింగ్ ఇచ్చారు.

జాయిన్ అయిన కొత్తలో అక్కడేమీ సమస్యలు తలెత్తలేదు. కానీ ఆరునెలల తరువాత ఆ ఊరి కాలేజీలో పెద్ద గొడవ జరిగింది. కాలేజీలో కాంటిన్ నడిపే రసూల్ ఓ పెద్ద రౌడీ. అతనంటే ఆ కాలేజీలోనే కాక ఊళ్లోవాళ్లకి భయం.

ఆ రోజు ఓ విద్యార్థి టీ బాగాలేదని గ్లాసును కింద పడేయడంతో మొదలైన గొడవ చిలికి చిలికి గాలివానైంది. రసూల్ మనుష్యులు ఐదుగురు విద్యార్థుల్ని రక్తం వచ్చేట్టు కొట్టడంతో ఆ కేసు ఆనంద్ దగ్గరకొచ్చింది. ఆనంద్ కాలేజీకి వెళ్లి పూర్వాపరాలు సేకరించాడు.

ప్రిన్సిపాల్ కూడా రసూల్ బలవంతంగా అనుమతి లేకుండా కేంటీన్ నడుపుతున్నాడనీ, అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడనీ చెప్పాడు. ఆనంద్ రసూల్‌ని స్టేషన్‌కు పిలిపించి కేంటీన్‌ని మూసెయ్యాలని చెప్పాడు. అతను ఆనంద్ మాట వినకపోవడమే కాకుండా తనతో పెట్టుకుంటే భూమ్మీద నూకలుండవనీ హెచ్చరించాడు. ఆనంద్‌లో పట్టుదల పెరిగింది.

మర్నాడు బలగంతో వెళ్లి విద్యార్థుల సాయంతో అతన్ని చితకబాది అరెస్టు చేసి ఆ కేంటీన్‌ని మూయించాడు. దాంతో ఆనంద్ అంటే ఆ ఊరి వారికి గౌరవం పెరిగింది.

మరో రెండేళ్ల తరువాత నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న గిరిజన ప్రాంతానికి అతనికి ట్రాన్స్‌ఫర్ అయింది.

ఆ ప్రాంతానికి విమల రానంది. కానీ ఆనంద్ ఆమెను ఒప్పించడంతో విధిలేక వెళ్లింది. అక్కడే ఆనంద్‌కు బాబు పుట్టాడు. ఆనంద్ ఎప్పుడూ ఇంటిని పట్టించుకునేవాడుకాదు.

అక్కడ పనిచేసిన రెండు సంవత్సరాలలో రెండు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఆ కాల్పుల్లో పదిమంది నక్సల్స్ చనిపోయారు కూడా.

దాంతో విమలకు భయం పట్టుకుంది. ఆనంద్‌కు ఏ ఆపద ముంచుకొస్తుందోనని ఆమె భయం. రోజూ అతను ఇంటికి వచ్చేదాకా ఆమె భయం భయంగానే గడిపేది.

అతనికి చాలాసార్లు బెదిరింపు ఉత్తరాలు వచ్చేవి. అప్పుడే మొదటిసారిగా రాజీనామా చేయమని విమల భర్తకు చెప్పింది. అతను వినకపోవడంతో ఆమె అలిగి కొడుకుతోసహా పుట్టింటికి వెళ్లిపోయింది.

రెండేళ్ల తరువాత అతనికి ఫ్యాక్షన్ గొడవలు ఎక్కువగా వున్న రాయలసీమ ప్రాంతానికి బదిలీ అయింది.

అక్కడ రోజూ గొడవలే. ప్రతిరోజూ ఏదో ఊళ్లో రెండువర్గాలు ఒకరినొకరు దారుణంగా చంపుకునేవారు.

వాటిని అతను ఒక సంవత్సరంలో అదుపు చేయగలిగాడు. పల్లెల్లో ఫ్యాక్షన్ గొడవలవల్ల ఎంత నష్టం జరుగుతున్నదీ ప్రజలకు విడమరచి చెప్పేవాడతను.

ఆ విధంగా ఆ గొడవల్ని, వాళ్ల నాయకుల్ని ఉక్కుపాదంతో అణచివేయగలిగాడు. దాంతో అతనికి చాలామందితో శత్రుత్వం ఏర్పడింది. రెండుమార్లు అతనిమీద దాడి కూడా జరిగింది.

త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు కూడా. ఆ తరువాత అతనికి ప్రమోషన్ మీద రాజధానికి బదిలీ అయింది. అతను పనిచేసే ప్రాంతం చాలా సున్నితమైనది.

ఎప్పుడూ మత ఘర్షణలు ఎక్కువగా జరిగే ప్రాంతం. వినాయకచవితి రోజుల్లో అతనికి ఎక్కువగా సమస్యలొచ్చేవి. ముఖ్యంగా గణేశ్ నిమజ్జనంరోజున. అక్కడ కూడా నిమజ్జనం రోజున జరిగిన అల్లర్లలో కొందరిని అరెస్టు చేయడంతో శాంతిభద్రతల సమస్య తలెత్తింది. అతనిమీద వారు కోపం పెంచుకున్నారు. అదీగాక ఇద్దరు ఐఎస్ఐ తీవ్రవాదులను చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేసాడు.

హైదరాబాద్‌లో చాలాచోట్ల విధ్వంసానికి వాళ్లు రూపకల్పన చేసారని తరువాత తెలిసింది. దీనితో ఐఎస్ఐ తీవ్రవాదుల హిట్ లిస్ట్‌లో అతని పేరు చేర్చబడింది. ఆనంద్ ఇంటిలో లేని సమయంలో అతనింటిపై బాంబు దాడి జరిగింది.

ఆ దాడి నుంచి విమల, కొడుకు రఘు త్రుటిలో తప్పించుకున్నారు. ఆ తరువాత అతని ఇంటికి భద్రత పెంచారు. రఘుని స్కూలు మానిపించి ఇంట్లోనే చదివే ఏర్పాటు చేసారు.


## రోసాటోలు - లెమాటోలు

ఇజ్రాయిల్‌లోని శాస్త్రజ్ఞులు జెనిటిక్ ఇంజనీరింగ్ ద్వారా కొత్త రకం టొమేటోలను రూపొందించారుట. ఇవి మామూలు టొమేటాల్లా కాకుండా



గులాబీ వాసన తోటి, నిమ్మ వాసనతోటి ఉంటున్నాయిట. రోజ్ స్మెల్ ఉన్న వాటిని రోసాటోలని, లెమన్ స్మెల్ ఉన్న వాటిని లెమాటోలని పిలుస్తున్నారుట. ఇవి టొమేటోలంత ఆరోగ్యకరంగానూ ఉంటాయని పరీక్షల్లో వెల్లడైంది.

-తటవర్తి




ఈ సంఘటన తరువాత అతని అత్తమామలు వచ్చి ఉద్యోగానికి రాజీనామా చేయమని వత్తిడి చేసారు. చాలా గొడవైన తరువాత అతను ఒప్పుకోకపోవడంతో రఘుని తమతో తీసుకెళ్లారు.

మరో సంవత్సరం తరువాత ఈ ఊరికి ట్రాన్స్‌ఫర్ అయింది. ఇక్కడే మొదట్లో బాగానే వున్నా అతనిమీద వరుస హత్యా ప్రయత్నాలు జరిగాయి. అతన్ని చంపడానికి ఆ ఊరిలో శత్రువులు ఎవ్వరూలేరు. బహుశా ఇదివరకు తను పని చేసిన ప్రాంతంలోని శత్రువులు అయి ఉంటారు అని అతని అనుమానం.

***

ఆలోచనల్లోంచి తేరుకున్నాడు ఆనంద్. ఈరోజు జరిగిన హత్యాప్రయత్నంతో అతని ఆలోచనల్లో మార్పు రాసాగింది. ఈసారి విషయం తెలిస్తే విమల పుట్టింటికెళ్లిపోవడం ఖాయం.



## సరికొత్త ఛార్మి

బాపు రూపొందిస్తున్న 'సుందరకాండ'లో మనం సరికొత్త ఛార్మిని చూడబోతున్నాం. తను తీయబోయే సినిమా సన్నివేశాలని ముందుగానే కాగితంపై స్కెచ్‌లు గీసుకుని మరీ చిత్రీకరించే అలవాటున్న బాపు ఈ సినిమా కోసం ఛార్మిని దాదాపు 65 విభిన్నమైన పోజుల్లో చూపించే ప్రయత్నం చేసారుట 'సుందరకాండ' సినిమా ఛార్మి సౌందర్యాన్ని మరింత ఇనుమడింప చేయబోతుందన్నమాట.




అదీగాక ఎన్నాళ్లీ పోరాటం? ఏ క్షణం ఏం జరుగుతుందో, ఎప్పుడు తన ప్రాణాలకు ముప్పు వస్తుందో తనకే తెలియదు. తను ఇన్నాళ్లు తన ఉద్యోగం, తన బాధ్యతలు గురించే ఆలోచించాడు.

కానీ నాణేనికి రెండోవైపున తన మేనమామ కుటుంబం గురించిగానీ, తన నెంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్న విమల గురించిగానీ తనెన్నడూ ఆలోచించలేదు.

తన మేనమామ తల్లిదండ్రులు లేని లోటుతీర్చి తను అల్లారుముద్దుగా పెంచుకున్న కూతుర్ని తనకిచ్చి పెళ్లి చేసాడు. తనకేమైనా అయితే ఆ కుటుంబం తట్టుకోలేదన్న సంగతి తనెప్పుడూ ఊహించలేదు. తను లేకపోతే పోలీసుశాఖకు వచ్చే నష్టమేమీలేదు.

తనలాంటివాళ్లు కోకొల్లలు. ఇన్నాళ్లూ విమల, తన మేనమామ కుటుంబం స్వార్థంగా ఆలోచిస్తున్నారని అనుకునేవాడు తను. కానీ అది తప్పని ఈనాడు తెలుసుకున్నాడు.

ఇకనుంచైనా తను తన కుటుంబం గురించి బ్రతకాలి. వాళ్లతో జీవితాంతం హాయిగా గడపాలి. మిగతా జీవితమంతా ఆ పల్లెలో ప్రశాంతంగా బ్రతకాలి. అందుకు ఈ ఉద్యోగాన్ని రాజీనామా చేయాలని ఆ రోజే నిర్ణయం తీసుకున్నాడు. ఈ విషయం విమలకు చెబితే చాలా సంతోషించింది. ఆ మర్నాడే డిఎస్పీ ద్వారా తన రాజీనామా లేఖను ఎస్పీకి పంపించాడు.

***

రాజీనామా లేఖ ఎస్పీకి పంపిన తరువాత ఆనంద్ నాలుగురోజులు సెలవు పెట్టి అత్తగారింటికి వెళ్లాడు.

ఇక మిగిలిన జీవితమంతా ఆ ఊళ్లోనే గడపాలి. అతనికెందుకో ఆ పల్లె కొత్తగా అనిపించింది. ఎప్పుడూ విపరీతమైన వత్తిడితో ఉండే తన జీవితం ఇప్పుడు ప్రశాంతంగా ఉండబోతోంది.

వారంరోజుల తరువాత మళ్లీ డ్యూటీలో జాయిన్ అయ్యాడు. ఆ రోజు స్టేషన్‌కు వెళ్లగానే రైటర్ "ఎస్పీగారు తమని ఫోన్లో మాట్లాడమన్నారు" అని చెప్పాడు.

ఎస్పీగారికి ఫోన్ చేసాడు.

ఆయన ఆనంద్ గొంతును గుర్తుపట్టి "హలో ఆనంద్! నీ రాజీనామా లేఖ మూడురోజుల క్రితం నాకు అందింది. నీ నిర్ణయం మారదా?" అన్నాడు.

"అవును సార్. మా ఇంట్లో వాళ్ల వత్తిడి విపరీతంగా ఉంది. వాళ్లు చాలా ఆందోళనలోకి గురవుతున్నారు. నాపై వరుస హత్యా ప్రయత్నాలతో వాళ్లు బెంబేలెత్తిపోయారు. అదీగాక నాకు కూడా ప్రశాంతంగా జీవించాలని ఉంది సార్. దయచేసి నా రాజీనామాను ఆమోదించండి సార్" వేడుకోలుగా అన్నాడు.

"తప్పకుండా! కానీ రేపు ఆదివారం. నువ్వు కుటుంబంతో మా ఇంటికి రావాలి. చిన్న గెట్ టు గెదర్. మీతో కొన్ని పర్సనల్ విషయాలు మాట్లాడాలి"

"తప్పకుండా వస్తాం సార్" అంటూ ఫోన్ పెట్టేసాడు.

***

ఆదివారం ఉదయం పదిగంటలకు విమలను తీసుకుని ఆయనింటికి వెళ్లాడు ఆనంద్. ఎస్పీ రఘునాథ్‌కి జిల్లాలో స్ట్రిక్ట్ ఆఫీసర్ అన్న పేరుంది. ఆనంద్‌ని, విమలనీ రఘునాథ్ దంపతులు సాదరంగా ఆహ్వానించారు. ఎస్పీగారి భార్య, విమలకు తమ బంగళా అంతా చూపించి అన్ని విషయాలు అడిగి తెలుసుకుంది.

రాజీనామా చేసి వెళ్లిపోతున్నందుకు విచారించింది కూడా. కాఫీలు పూర్తయిన తరువాత రఘునాథ్ తన కేంప్ ఆఫీసుకు ఆనంద్‌నీ, విమలనీ తీసుకెళ్లాడు.

ఆఫీసు చాలా విశాలంగా ఉంది. అన్ని ఆధునిక సౌకర్యాలు అందులో వున్నాయి. కొద్దిసేపటి తరువాత ఆయన మాట్లాడడం ప్రారంభించారు.

"మిస్టర్ ఆనంద్! నేను మీ ఇద్దరినీ ఈ రోజు ఎందుకు పిలిచానో తెలుసా? నీ రాజీనామాపై ఒక నిర్ణయం తీసుకునేముందు మీకు తెలియని విషయాలు చెప్పాలని."

ఆనంద్, విమల నిశ్శబ్దంగా ఆయన చెబుతున్నది వింటున్నారు.

"ప్రతి సంవత్సరం ఏయే అధికారులకు ఏయే ముప్పు పొంచి వుందో, దానికి కారణాలతోసహా ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్ మాకు వార్షిక నివేదిక ద్వారా తెలియపరుస్తారు. నీ రాజీనామా లేఖ అందిన తరువాత నేను నీమీద వాళ్లు ఇచ్చిన నివేదిక తెప్పించి పరిశీలించాను. అందులో చాలా దిగ్భ్రాంతిక రమైన విషయాలు పొందుపరచబడి ఉన్నాయి. ఆ నివేదిక ప్రకారం చాలా మంది వ్యక్తులు, కొన్ని తీవ్రవాద సంస్థల నుంచి నీ ప్రాణానికి ముప్పు వుంది మిస్టర్ ఆనంద్" అంటూ అక్కడే వున్న కంప్యూటర్ మౌస్‌ని క్లిక్ చేసాడు.

పెద్ద స్క్రీన్‌పై డిస్‌ప్లే అవడం మొదలైంది. ముందుగా ఒక ఫోటో.

"ఇతనెవరో తెలుసా? ప్రముఖ నక్సలైట్ నాయకుడు రాజు అలియాస్ భీమన్న. వాళ్ల దళం మీద మీ పార్టీ చేసిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిదిమంది నక్స లైట్లు చనిపోవడానికి నీవే కారణమనీ, అందుకని నిన్ను చంపాలనీ తన దళాన్ని ఆదేశించినట్లు తన నివేదికలో ఇంటిలిజెన్స్ శాఖ పేర్కొంది. వాళ్లు అదునుకోసం చూస్తున్నారు" మళ్లీ మౌస్‌ని క్లిక్ చేసాడు.

ఈసారి ఫోటోలో ఇద్దరు వ్యక్తులున్నారు.

"వీళ్లు రాయలసీమలో నువ్వు పని చేసేటప్పుడు ఒక పల్లెలో జరిగిన మారణకాండలో పోలీసు కాల్పుల్లో చనిపోయిన వ్యక్తి యొక్క కొడుకులు. వీళ్లు ఆర్నెల్లక్రితం జైలునుంచి విడుదలై నిన్ను చంపాలని తీవ్రంగా ప్రయత్ని స్తున్నారని కూడా ఈ నివేదికలో ఉంది."

అక్కడ సూది మొన పడితే వినిపించేటంతటి నిశ్శబ్దం. ఈసారి కంప్యూటర్ తెరమీద గెడ్డాలతో ఉన్న వ్యక్తి ఫోటో కనిపించింది.

"హైదరాబాద్‌లో వినాయకుని నిమజ్జనం రోజున జరిగిన కాల్పుల సంఘ టనలో ప్రధాన నిందితుడు. నీ కారణంగా యావజ్జీవ శిక్ష పడడంతో అతని గాంగ్ నీపై కక్ష కట్టి చంపాలని ప్రయత్నిస్తున్నారు. ఇతను అస్గర్. ఐఎస్ఐ ఏజెంట్. ఇతను పట్టుబడిన తరువాత ఐఎస్ఐ గుట్టు రట్టు కావడానికి నువ్వే కారణమని, అందుకని నీ కుటుంబాన్ని అంతం చేయాలని ఆ సంస్థ ఆదేశించి నట్లు కూడా ఇందులో వుంది. ఇవేకాక చాలామంది రియల్ ఎస్టేట్ వ్యాపా రులు కూడా నీమీద కక్ష కట్టినట్లు, నీమీద దాడి చేయవచ్చుని ఇందులో వ్రాసి వుంది ఆనంద్" రఘునాథ్ చెప్పడం ముగించి కంప్యూటర్ ఆఫ్‌చేసి లైటు వేసాడు.

ఆ వెలుగులో ఆనంద్ ముఖాన్ని చూసాడు. అతని ముఖంలో నెత్తురు చుక్కలేదు. ఇక విమలైతే సరేసరి.

"ఈరోజు మీకు ఈ విషయాలన్నీ చెప్పాలనే ఇక్కడికి పిలిపించారు. ఈ పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసి మీ ఊరు వెళ్లిపోతే మీ జీవితాలు ప్రశాం తంగా ఉంటాయని మీరనుకుంటున్నారు. అది తప్పు మిస్టర్ ఆనంద్. ఒకసారి డిపార్ట్‌మెంట్‌ను వదిలి వెళ్లగానే మీ ప్రాణాలకు ముప్పు పొంచి వుంటుంది. ఈ ప్రపంచంలో ఏ శక్తీ నీ కుటుంబాన్ని వీళ్లనుంచి రక్షించలేదు. నువ్వీ రోజు పోలీసు శాఖలో ఉండబట్టే నీకూ, నీ కుటుంబానికీ పూర్తి రక్షణ ఉంది. ప్రభుత్వం కూడా మీ ప్రాణాలకు ముప్పు వుందని తెలిసి పూర్తి బాధ్యతవున్న పోస్టింగ్ ఇస్తోంది. అది మీ కుటుంబాన్ని కవచంలా కాపాడుతోంది. నువ్వీ ఉద్యోగంలో ఉన్నంతకాలం నీమీద ఈగ వాలడానికి కూడా ఆస్కారంలేదు. మిస్టర్ ఆనంద్! ఒకసారి పోలీసుశాఖలో మనం ప్రవేశించామంటే మన జీవితం మనది కాదు. మన జీవితం క్రిమినల్స్ హంతకులు, నేరస్థుల మధ్య గడు స్తుంది. ఈ ఉద్యోగంలో వున్నన్నాళ్లు మనం నీట్లో వున్న మొసళ్లం. అదీగాక ఈ ఉద్యోగం పులిమీద స్వారీ లాంటిది. ఒకసారి కిందకు దిగితే ఆ పులి అతన్ని చంపేస్తుంది. అందుకే ఇష్టం లేకపోయినా స్వారీ చేయవలసిందే. నేను చెప్పవ లసినదంతా చెప్పాను. ఇప్పుడు రాజీనామా చేయాలో వద్దో మీరు నిర్ణయం చుకోండి. మీరిద్దరూ బాగా ఆలోచించుకుని ఒక నిర్ణయం తీసుకోండి. తొంద రేంలేదు. వారంరోజుల తరువాత నాకు చెప్పండి. అప్పుడే నీ రాజీనామాను ఆమోదిస్తాను" అంటూ సుదీర్ఘ వివరణ ఇచ్చాడు రఘునాథ్.

ఆ తరువాత భోజనాలకు బంగళాకు వెళ్లారు. సాయంత్రందాకా ఉండి ఇంటికొచ్చేసారు ఆనంద్, విమలలు.


***

వారంరోజుల తరువాత ఆనంద్ ఎస్పీ రఘునాథ్‌కి ఫోన్ చేసి తన రాజీ నామా లేఖను ఉపసంహరించుకుంటున్నట్లు చెప్పాడు.

★

## అందమంతా బ్రౌన్‌దే

గతంలో బ్రెడ్లు, బిస్కట్లు, రొట్టి అన్నీ తెల్లగా ఉండి అందర్నీ ఆకర్షిం చేవి. ఇప్పుడు తినేవన్నీ ఆరోగ్య ప్రదానం కావాలనుకుంటున్న నేపథ్యంలో



బేకరీల నిండా బ్రౌన్ బ్రెడ్, బ్రౌన్ బిస్కట్లు విరివిగా లభ్యమవుతున్నాయి.

## గాజుకున్న శక్తి

ఒక గాజుసీసాని రీసైక్లింగ్ చేస్తే ఆదా చేయగల శక్తితో ఒక 100 వాట్ల బల్బుని నాలుగ్గంటలసేపు వెలిగించవచ్చునట!

-విమలారామం

